



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

అన్నమయ్య

పేజీలు 8

శుక్రవారం | 7 నవంబర్ 2025


## విద్యార్థుల భవిష్యత్తుకు భరోసాగా సమీకృత వసతి గృహం

### -ప్రతి నిత్యం మెరుగైన బోధన

### -అందరికీ ఆదర్శంగా పుల్లంపేట హాస్టల్,,

**పుల్లంపేట,మేజర్ న్యూస్:** విద్యార్థుల భవిష్యత్తుకు భరోసాగా పుల్లంపేట బాలుర సమీకృత వసతి గృహం నిలుస్తుంది. ఎక్కడైనా హాస్టల్ అంటే ఎలా ఉంటుందో అని భయపడే తల్లిదండ్రులకు ఈ హాస్టల్ చూస్తే ప్రభుత్వ హాస్టల్ ఇంత గొప్పగా ఉందా అనిపిస్తుంది.ఇటీవలే రాష్ట్ర స్థాయిలో స్వచ్ఛ హాస్టల్ విభాగంలో మొదటి స్థానంలో నిలిచి ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకుంది అంటే ఇక్కడి వసతులు అర్థం చేసుకోవచ్చు.ప్రభుత్వ నిధులను చక్కగా వినియోగించుకుంటూ విద్యార్థులను గొప్పగా చూసుకునే అధికారులు ఇక్కడ ఉండడం తో పుల్లంపేట హాస్టల్ లో అడుగు పెట్టీ వసతులు గమనిస్తే ఇది ప్రభుత్వ వసతి గృహమేనా అనిపిస్తుంది.

### ప్రత్యేక స్టడీ అవర్స్

పుల్లంపేట బాలుర సమీకృత వసతి గృహంలో విద్యార్థులకు పాఠశాల నుంచి రాగానే సాయంత్రం పూట ప్రత్యేక స్టడీ అవర్స్ ను ఏర్పాటు చేసి ఎవరు ఏ సబ్జెక్టులో బలహీనంగా ఉన్నారో తెలుసుకుని వారికి ఆ సబ్జెక్టుపై ప్రత్యేక ట్యూషన్లు చెప్పించడం గమనార్హం. ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులను అందరూ పుల్లంపేట హాస్టల్లోని అధికారుల వలె వినియోగించుకుంటే మాత్రం పేద పిల్లల బంగారు భవిష్యత్తు కేంద్రంగా ప్రభుత్వ హాస్టళ్లు మారుతాయి.మొత్తానికి హాస్టల్ అంటే భయపడే తల్లి దండ్రులు ఒక సారి ఈ హాస్టల్ ను చూస్తే వెంటనే పిల్లల్ని అక్కడ చేర్పిస్తారు.





## అన్నమయ్య యూనివర్శిటీలో ఘనంగా ఒరియంటేషన్

**రాజంపేట,మేజర్ న్యూస్:**

అన్నమాచార్య యూనివర్సిటీలో 2025-26 విద్యా సంవత్సరానికి బి.టెక్. ప్రథమ సంవత్సరం విద్యార్థుల ఒరియంటేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి టాలీవుడ్ నటుడు మరియు ప్రసిద్ధ మోటివేషనల్ స్పీకర్ కె.వి. ప్రదీప్ ప్రధాన అతిథిగా విచ్చేశారు. కార్యక్రమానికి యూనివర్సిటీ చాన్సలర్ డా. సి. గంగిరెడ్డి, వైస్ చాన్సలర్ డా.ఈ.సాయిబాబా రెడ్డి, రిజిస్ట్రార్ డా. ఎన్. మల్లికార్జునరావు, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్.ఎం.వి. నారాయణ, అడ్మిషన్స్ డీన్ డా. బి. జయరామి రెడ్డి,, అన్నమాచార్య ట్రస్ట్ వైస్ చైర్మన్ సి. ఎల్లారెడ్డి వేదికపై పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన కార్యక్రమం, ప్రార్థన గీతంతో ఉత్సాహవంతమైన వాతావరణాన్ని సృష్టించింది. అనంతరం ప్రిన్సిపాల్ డా. ఎస్.ఎం.వి. నారాయణ స్వాగత ప్రసంగంలో విద్యార్థులకు యూనివర్సిటీ అందిస్తున్న ఆధునిక సౌకర్యాలు, నాణ్యమైన ఫ్యాకల్టీ, విస్తృతమైన 18,000 పుస్తకాల గ్రంథాలయం, సమర్థమైన ప్లేస్‌మెంట్ అవకాశాల గురించి వివరించారు.తదుపరి చాన్సలర్ డా.సి. గంగిరెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు తమ మేధస్సును సానుకూల ఆలోచనలతో అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. "మనం అందరం ఒకే కులానికి చెందినవాళ్లం ౦ అది విద్య కులం," అని ఆయన అన్నారు. "ఈ కృత్రిమ మేధయుగంలో అవకాశాలు విస్తారంగా ఉన్నాయి. వాటిని అందిపుచ్చుకోవాలంటే సబ్జెక్టుపై పట్టు సాధించి, నైపుణ్యాలను పెంపొందించుకోవాలి," అని విద్యార్థులను ప్రేరేపించారు.పధాన అతిథి కె.వి. ప్రదీప్ మాట్లాడుతూ, "జీవితంలో విజయం సాధించాలంటే ముందుగా మనమీద నమ్మకం కలిగి ఉండాలి. మీరు ఎక్కడినుండి వచ్చారన్నది కాదు, ఎక్కడికి చేరాలనుకుంటున్నారన్నదే ముఖ్యం. ప్రతిరోజు ఒక కొత్త మిగతా 2లో



## మానవతా సేవే రెడ్‌క్రాస్ ధ్యేయం

### -రక్త నిధి ఏర్పాటుకు చర్యలు

### -పర్యావరణ పరిరక్షణకు పాటుపడదాం

### -అన్నమయ్య జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి వెల్లడి

**రాయచోటి ప్రతినిధి,మేజర్ న్యూస్:** మానవతా సేవే రెడ్ క్రాస్ ధ్యేయమని, సభ్యులందరూ సేవా భావంతో పనిచేయాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అనమయ్య జిల్లాశాఖ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం ఉదయం కలెక్టరేట్‌లో ఉన్న రెడ్ క్రాస్ కార్యాలయంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అన్నమయ్య జిల్లా శాఖ మొదటి కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ



రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో త్వరలో రక్త నిధిని ఏర్పాటు చేయబోతున్నామన్నారు. సభ్యులు వారి వారి ప్రాంతాలలో పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. పకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు రెడ్ క్రాస్ సభ్యులందరూ సహాయ కార్యక్రమాల్లో పాల్గొనేలా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. సామాజిక సేవ చేయాలనే ప్రతి ఒక్కరు రెడ్ క్రాస్ సభ్యత్వాన్ని తీసుకోవాలన్నారు. సభ్యులందరూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఒక ఉద్యమంగా చేపట్టాలన్నారు. కరుణ, నిబద్ధతతో మానవ సేవ అనే రెడ్ క్రాస్ ధ్యేయాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. అందరి సహకారంతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అన్నమయ్య జిల్లా శాఖను ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ మిగతా 2లో



## మా గృహాలకు పెండింగ్ బిల్లును చెల్లించండి సారు

### అప్పటి తెలుగుదేశం ప్రభుత్వంలో నిర్మించిన ఇండ్లకు మోక్షం ఎప్పుడు

**చిట్వేలి, మేజర్ న్యూస్:** సగటు పేద మధ్యతరగతి కుటుంబాలు సొంత గూడ కల నెరవేర్చాలన్న ఉద్దేశంతో అప్పటి ప్రభుత్వం 2014లో ఏర్పడ్డ తెలుగుదేశం ప్రభుత్వంలో చిట్వేలి మండల వ్యాప్తంగా గృహాలు నిర్మాణం చేపట్టారు. కొన్నిటికి బిల్లులు పడ్డాయి కొన్ని ఇండ్లకు మధ్యలోనే ఆగిపోయిన ఇళ్ల నిర్మాణాలు ఇప్పటికీ దర్శనమిస్తున్నాయి. అందులో కీలకంగా గిరిజన కాలనీలో నివాసముంటున్న వారిని ఎక్కువ శాతం లో ఉన్నట్టు సమాచారం. బీసీ, ఎస్సీ, వర్గాల ప్రజలకు కూడా సుమారు మండల వ్యాప్తంగా 300 పైచిలుకు గృహ నిర్మాణాలు మధ్యలో ఆగిపోయి ఉన్నట్లు తెలుస్తోంది. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక వారిలో ఆశలు చిగురించాయి. కానీ ఇప్పటికి కూడా ఆగిపోయిన ఇండ్లకు బిల్లులు మంజూరు కాక మంజూరు చేయండి సార్ అంటూ వేడుకునే పరిస్థితి ఆ కుటుంబాలకు ఏర్పడింది. అందులో కటిక పేదరికం మనవి ఇస్తున్న వారు. ఉన్నారు. ఆ కుటుంబాలకు పూర్తి గృహాలు నిర్మాణం జరిగితే కొందరు బాడుగలుగు తీసుకుని జీవనం సాగిస్తున్నారు. మధ్యలో ఆగిపోయిన గృహాలలోని కొందరు జీవనం సాగిస్తున్నారు. రోజువారి కూలీల పరిస్థితి అయితే వర్ణనాతీతంగా మారింది. అదేవిధంగా జిల్లా ఉన్నత స్థాయి అధికారులు చొరవ చూపి చిట్వేలి మండలంలో మధ్యలో ఆగిపోయిన అప్పటి ప్రభుత్వంలో ఇళ్లపై దృష్టి పెట్టాలని పూర్తిస్థాయిలో నిర్మాణం జరిగేలా చూడాలని మధ్యలో ఆగిపోయిన ఇళ్ల నిర్మాణం యజమానులు ప్రభుత్వాన్ని అధికారులను వేడుకుంటున్నారు.



## ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ ప్రారంభం



**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్:** కోదండ రామాలయం సమీపంలో గురువారం ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల విక్రయ కేంద్రం (స్టాల్)ను ఏర్పాటు చేశారు. రాచపల్లి గ్రామానికి చెందిన రైతులు వారి పొలాలలో ప్రకృతి వనరులను ఉపయోగించి పండించిన పంటలను ప్రజలకు నేరుగా అందుబాటులోకి తేవడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు, రైతులు తెలిపారు.రసాయన రహితంగా పండించిన ఈ ఉత్పత్తులు వినియోగించడం ద్వారా ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుందని, ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పర్యావరణానికి మేలు చేస్తాయని రైతు నాయకులు పేర్కొన్నారు. స్థానిక రైతులు తమ స్వంతంగా పండించిన కూరగాయలు, ధాన్యాలు, పండ్లను ఈ కేంద్రం ద్వారా విక్రయానికి ఉంచారు ఈ సందర్భంగా ఏపీ సీఎన్ఎఫ్ (ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్) కార్యకర్తలు మాట్లాడుతూ, "రైతులు ప్రకృతి వ్యవసాయాన్ని విస్తృతంగా అవలంబిస్తే ఆరోగ్యవంతమైన సమాజం, రసాయన రహిత ఆహార విధానం సాధ్యమవుతుంది" అని అన్నారు కార్యక్రమంలో స్థానిక రైతులు, సిఎన్ఎఫ్ సమన్వయకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఏకశిలా నగరంలో కన్నుల పండుగగా కార్తీక పౌర్ణమి వేడుకలు



**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్:** ఆంధ్ర భద్రాద్రి ఏకశిలా నగరం ఒంటిమిట్టలో నడివీధి. గంగమ్మ గుడి దగ్గర బుధవారం రాత్రి తొమ్మిది గంటల నుంచి కార్తీక పౌర్ణమి సందర్భంగా కార్తీకదీపం కన్నుల పండుగగా చేశారు ఒంటిమిట్ట మండలం నుండి వందలాదితో మహిళలు కదిలి వచ్చి కార్తీక దీపాలను ఎంతో భక్తి శ్రద్ధలతో కార్తీకదీపం చేసి గ్రామంలోని చీకటిని పారద్రోలరు. ఒంటిమిట్ట మండలంలోని మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో రాత్రి 10 గంటల వరకు కార్తీక దీపోత్సవంలో పాల్గొన్నారు.



## మానవతా సేవే రెడ్‌క్రాస్ ధ్యేయం

**(మొదటి పేజీ తరువాయి)**నిశాంత్ కుమార్, జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, డి ఆర్ ఓ మధుసూదన్ రావు లను కలిసి రెడ్ క్రాస్ సొసైటీ అందిస్తున్న సేవల గురించి వారికి తెలియజేశారు. అనంతరం వారికి పుష్ప గుచ్ఛమిచ్చి శాలువులతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా షరీఫ్, ట్రెజరర్ వేణుగోపాల్, సభ్యులు మడితాటి నరసింహారెడ్డి, డాక్టర్ మహేశ్వర రాజు, డాక్టర్ సుధాకర్ రెడ్డి, డి ఆర్ జగదీష్, ఐపీఎల్ క్రికెట్ ప్లేయర్ (సీఎస్కే) హరి శంకర్, అంతర్జాతీయ ఫెన్సింగ్ చాంపియన్ కుమారి బేబీ తదితరులు పాల్గొన్నారు.



## ప్రణాళికబద్ధంగా చదివి విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

**- టిడిపి సీనియర్ నేత సుకుమార్ బాబు ఆకాంక్ష**

**- ఘనంగా శుభారామ్ డిగ్రీ కళాశాల ప్రెషర్స్ డే**



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** పట్టుదల,క్రమశిక్షణతో చదివి విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని టిడిపి సీనియర్ నేత,విశ్రాంత విజిలెన్స్ డి.ఎస్.పి సుకుమార్ బాబు పేర్కొన్నారు. గురువారం పుంగనూరు పట్టణంలోని శుభారామ్ డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డే ఘనంగా జరిగింది.వైస్ ప్రిన్సిపాల్ రాశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కే.సుకుమార్ బాబు హాజరుకాగా,బసవరాజ ఉమెన్స్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ గంగాధర్ నాయుడు,వైస్ ప్రిన్సిపాల్ హరిబాబు,పుదిపట్ల సర్పంచ్ రెడ్డెప్ప రెడ్డి మరియు ఆర్యవైశ్య తెలుగుదేశం నాయకులు రవికుమార్ విచ్చేశారు.ఈ సందర్భంగా సుకుమార్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు ఒక నిర్దిష్టమైన ప్రణాళికతో చదివితే అత్యుత్తమ ఫలితాలు సాధించవచ్చునన్నారు.విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి,బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన ఈ శుభారామ్ డిగ్రీ కళాశాల నుంచి ఎంతోమంది విద్యార్థులు ఉన్నత స్థితిలో నిలిచారని కొనియాడారు.గత ప్రభుత్వం ప్రహరీ గోడ నిర్మిస్తామని చెప్పి,ఇప్పటి వరకు పూర్తి చేయలేదన్నారు.టిడిపి నియోజకవర్గం ఇన్చార్జ్ చల్లా బాబు ద్వారా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు దృష్టికి ఈ ప్రహరీ గోడ మరియు ఇండోర్ స్టేడియం నిర్మాణం విషయాలను తీసుకెళ్తామన్నారు.ఈ రెండింటిని పూర్తి చేసి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు.అనంతరం వైస్ ప్రిన్సిపాల్ రాజశేఖర్ మాట్లాడుతూ డిగ్రీ కళాశాలకు క్రికెట్ కిట్స్ మరియు స్పీకర్,మైకులు టెన్నికాయట్ అందించిన దాత సుకుమార్ బాబుకి కళాశాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా శాలువా,పూలమాలలతో ఘనంగా సన్మానించారు.సర్పంచ్ రెడ్డెప్ప రెడ్డి మాట్లాడుతూ శుభారామ్ డిగ్రీ కాలేజీకి నా తరపున జనరేటర్ అందిస్తానని హామీఇచ్చారు.అనంతరం విద్యార్థులచే ప్రదర్శించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## అన్నమాచార్య యూనివర్సిటీలో ఘనంగా ఒరియంటేషన్




**(మొదటి పేజీ తరువాయి)**అవకాశం దాన్ని సద్వినియోగం చేసుకోండి. క్రమశిక్షణ, కష్టపడి పనిచేయడం, సానుకూల దృక్పథం విజయానికి మూలాధారాలు," అన్నారు. అలాగే, "తప్పులు చేయడం తప్పు కాదుబీ వాటి నుండి నేర్చుకోవడం నేర్చుకోండి. మొబైల్‌ను వినోదానికి మాత్రమే కాకుండా జ్ఞాన సాధనంగా ఉపయోగించండి. ఇంజనీరింగ్ విద్య సమాజ సమస్యలకు పరిష్కారం చూపే దిశలో ఆలోచించే శక్తిని ఇస్తుంది. విజయం అంటే ఇతరులను గెలవడం కాదు, నిన్నటి మనల్ని మనమే అధిగమించడం," అని ఆయన ఉత్సాహభరితంగా పేర్కొన్నారు. తదనంతరం విద్యార్థులు అందించిన సాంస్కృతిక ప్రదర్శనలు సభను అలరించాయి. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని చప్పట్లతో స్పందించారు. ఈ కార్యక్రమంలో డీన్స్, విభాగాధిపతులు, ఫ్యాకల్టీ సభ్యులు మరియు తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్‌గా డా. ఎం. సుబ్బారావు వ్యవహరించారు.



## ఒంగోలులో జరిగే సీఐటీయూ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**- పిలుపునిచ్చిన యూనియన్ నాయకులు**

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ఈ నెల 15,16 తేదీలల్లో ఒంగోలులో ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి పి.వి రమణ జిల్లా కమిటీ మెంబర్ ఎం.గంగయ్య, బి.కొత్తకోట నుంచి బి.గోపాల్,ఎం.శ్రీరాములు,శ్రీనాథ్,సీఐటీయూ జిల్లా డిప్యూటీ సెక్రటరీ రామకృష్ణలు పిలుపునిచ్చారు.గురువారం మదనపల్లె పట్టణం,స్థానిక మున్సిపల్ ఆఫీస్ ఎదుట జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ మున్సిపల్ వర్కర్స్ సమస్యల మీద ప్రతి సంవత్సరం రాజీలేని పోరాటాలు ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ చేస్తోందని తెలిపారు.3 వేల నుండి 21 వేతనం యూనియన్ అండతో పోరాటాలు చేసి సాధించుకున్నామన్నారు.అలాగే మట్టి ఖర్చులు వస్తున్నాయని స్కిల్డ్ సెమీ స్కిల్డ్ వర్కర్లకి ఇంజినీరింగ్ విభాగం వారికి 3500 వేతనం పెరిగిందంటే కారణం యూనియన్ నిరవధిక పోరాటాలు కారణమన్నారు.రెగ్యులర్ చేస్తామన్న పాలకుల హామీల కోసం హక్కుల సాధన కోసం సమాన పనికి సమాన వేతనం పొందాలంటే మరో పోరాటానికి యూనియన్ ఆధ్వర్యంలో నాంది పలకాలని తెలిపారు.ప్రభుత్వం కొత్తగా పనిగంటలు పెంచి కార్మికులకు కష్టాలు పెంచుతున్నదని,ఈ నేపథ్యంలో మహాసభలో మున్సిపల్ వర్కర్స్ ఎదుర్కొనే స్థానిక జిల్లా సమస్యలను చర్చించి రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుట్టడానికి,పాలకుల మీద ఒత్తిడి తేవడానికి దీర్ఘకాలిక ప్రణాళిక తయారు చేస్తామని తెలిపారు.మున్సిపల్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీవీ రమణ మాట్లాడుతూ జిల్లాలోని రాయచోటి రాజంపేట మదనపల్లి బి.కొత్తకోట మున్సిపల్ వర్కర్స్ సకాలంలో హాజరుకావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ జిల్లా డిప్యూటీ సెక్రటరీ జి.రాజు,ఎం.కృష్ణప్ప, గుర్రాల వెంకటరమణలు పాల్గొన్నారు.



## వైసిపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ చొప్ప ఎల్లారెడ్డినీ సత్కరించిన ముస్లిం మైనారిటీ నాయకులు

**రాజంపేట ,మేజర్ న్యూస్** ఇటీవల వైస్సార్సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహనరెడ్డి చొప్ప ఎల్లారెడ్డి ని పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమించడం పై వైస్సార్సీపీ రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి జాహిద్ అలి ఆధ్వర్యంలో చొప్ప ఎల్లారెడ్డి ని అన్నమాచార్య కళాశాలలో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమం లో మైనారిటీ పట్టణ అధ్యక్షులు మసూద్ అలి ఖాన్ నియోజకవర్గ అధ్యక్షులు ఖాజామొహిద్దీన్, మునిసిపల్ వైస్ చైర్మన్ మునాఫ్, సత్తార్,మజీద్,అక్తర్,నాసిర్,ఏజాజ్, షాకీర్,ఇర్ఫాన్, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాన్ని పరిశుభ్రంగా పెట్టుకోండి

### -నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు

### -డివిజనల్ పంచాయతీ అధికారి విజయ్ భాస్కర్



**సిద్ధవటం,మేజర్ న్యూస్:** పారిశుధ్య పనులను డివిజనల్ పంచాయతీ అధికారి విజయ భాస్కర్ ఆకస్మిక తనిఖీ చేపట్టారు మండలంలోని మాధవరం,- 1 మహబూబ్ నగర్ గ్రామంలో పారిశుద్ధ పనులను ఆయన తనిఖీలు చేపట్టారు ఈ సందర్భంగా డివిజనల్ పంచాయతీ అధికారి విజయ భాస్కర్ మాట్లాడుతూ పారిశుద్ధ పనులపై నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని గ్రామాన్ని పరిశుభ్రంగా పెట్టుకోవాలని సూచించారు త్రాగునీరు, విద్యుత్ దీపాలు, వంటి సమస్యలు తలెత్తుకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు హరిత రాయబారులు 8 మంది విధులు నిర్వహిస్తున్నారని వారికి నెలసరి వేతనం ఒక్కొక్కరికి 6000 చొప్పున చెల్లింపు చేస్తున్నామని 10 వేలు పెంచమని హరిత రాయబారులు నా దృష్టికి తీసుకొచ్చారని వేతనాల పెంపు పై ఉన్నతాధికారులకు తెలియజేస్తామని తెలిపారు అన్ని గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు గ్రామాలు పరిశుభ్రంగా పెట్టుకునేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని డివిజన్ పంచాయతీ అధికారి విజయ్ కుమార్ తెలిపారు ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి లక్ష్మీనారాయణ హరిత రాయబారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు



**రాజంపేట, మేజర్ న్యూస్:** విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా గురువారం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు రాజంపేట ప్రాంతీయ కార్యాలయం వారు రాజంపేట మండలంలో పాఠశాల విద్యార్థులకు మన్నూరు హై స్కూల్ నందు క్విజ్ కాంపిటీషన్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు రీజినల్ మేనేజర్ సుశాంత్ కుమార్ స్వారో, ఎంఈఓ సుబ్బరాయుడు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ సుశాంత్ కుమార్ స్వారో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కూడా విద్యార్థి దశ నుండే విజిలెన్స్ మీద అవగాహన కలిగి ఉండాలి అన్నారు. అవినీతికి సహకరించడం భాగస్వామి కావడం చట్టరీత్య నేరమన్నారు. ఇలాంటి సమాజ హిత కార్యక్రమాలకు ఏపీజీబీ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు అలాగే అందరి ప్రగతి కోరే బ్యాంకు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు అని తెలియజేశారు. కాంపిటేషన్ ప్రోగ్రాం లో ప్రథమ బహుమతి మన్నూరు హైస్కూలు గెలుచుకోగా ద్వితీయ బహుమతి బోయినపల్లి పాఠశాల సాధించింది అలాగే తృతీయ బహుమతి రాజంపేట గర్ల్స్ హైస్కూల్ గెలుచుకుంది. గెలుపొందిన విజేతలకు బహుమతులు రీజనల్ మేనేజర్, ఎంఈఓ, ప్రధానో పాధ్యాయురాలు కే పరిమళ చేతుల మీదుగా అందజేశారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో పాల్గొన్న వారికి భోజనం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు సీనియర్ మేనేజర్లు కే నాగేశ్వర, నవనీశ్వర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాఆగ్రహానికి కూటమి ప్రభుత్వం గురికాక తప్పదు

### - మదనపల్లి వైసీపి సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ హెచ్చరిక

### - ఘనస్వాగతం పలికిన సర్పంచ్ సిద్దల దీపా వేమారెడ్డి





**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** వైద్య విద్య,ప్రభుత్వ వైద్యశాలల ప్రయివేటీకరణతో పేద పట్ల సిఎం చంద్రబాబునాయుడు తన వ్యతిరేక వైఖరి కొనసాగుతోందని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఆరోపించారు.గురువారం మదనపల్లె మండలం తట్టివారిపల్లి,కొండామర్రిలో కోటి సంతకాల రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు.వర్షం పడుతున్న కార్యకర్తలు,నాయకులు కోటి సంతకాల సేకరణలో చురుకుగా పాల్గొన్నారు.ముందుగా తట్టివారి పల్లి సర్పంచ్ సిద్దల దీపా వేమారెడ్డి నిస్సార్ అహ్మద్,అతిథులకు ఘన స్వాగతం పలికి సత్కరించారు.ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ మదనపల్లె ప్రభుత్వ వైద్యశాలలో పరికరాలు గుంటూరు జీజీహెచ్ కు తరలించడాన్ని ఖండించారు.వైద్య కళాశాలలు పీపీపీ విధానానికి వ్యతిరేకంగా వైసిపి పోరాటం చేస్తున్న తరుణంలోనే మదనపల్లె జిల్లా ప్రభుత్వం ఆసుపత్రిలోని అధునాతన పరికరాలు గుంటూరు జీజీహెచ్ కు తరలింపు చోటుచేసుకున్నాయని,ఇది ఖచ్చితంగా ప్రయివేటీకరణకు బలం చేకురుస్తోందన్నారు.35 సంవత్సరాలు ఇండస్ట్రీ అని చెప్పుకునే సిఎం చంద్రబాబునాయుడు ప్రయివేటు రంగానికి ఇచ్చే ప్రధాన్యత ఏమిటో ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు.మరోవైపు ఇటీవల కురిసిన వర్షాలకు మదనపల్లె నియోజకవర్గంలో రోడ్లు మొత్తం గుంతలమయమై వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ముఖ్యంగా మదనపల్లె బెంగుళూరు రోడ్డు,రామసముద్రం,నిమ్మనపల్లె రహదారులు మరింత దారుణంగా వున్నాయని ఆరోపించారు.ముడుపుల కోసమే మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేస్తున్నారని ఆరోపించారు.17 మెడికల్ కళాశాలలు రాష్ట్రానికి తేవడమన్నది ఒక చరిత్ర అని,అది జగన్మోహన్ రెడ్డి సృష్టించాడన్నారు.అవి పూర్తయితే ఎక్కడ జగన్మోహన్ రెడ్డికే పేరుప్రతిష్ఠలు వస్తాయో అన్న కుతంత్రంతోనే మెడికల్ కళాశాలలను పీపీపీ అంటూ ప్రైవేటుపరం చేసేస్తున్నారన్నారు.సంపద సృష్టి అంటే వేలల్లో ఖర్చుపెట్టి చదివే విద్యార్థులు లక్షల్లో ఖర్చుపెట్టి చదివేలా చెయ్యడమేనని ప్రశ్నించారు.పేదలకు ఉచితంగా వైద్యం అందించే మెడికల్ కాలేజీలు,ప్రభుత్వ వైద్యశాలల కోసం వైసిపి చేస్తున్న పోరాటంలో ప్రతిఒక్కరూ మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు అనూషారెడ్డి,వైసిపీ మండల అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి,తట్టి శ్రీనివాసులు రెడ్డి,వెలుగు చంద్ర,దీపా వేమారెడ్డి,ఇస్మాయిల్,తాజ్ బాషా,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,మాధవ రెడ్డి,కొత్తపల్లె మహేష్ బాబు,మేరీ,శ్యామల,నాగమణి, అమ్మాజాన్, శ్యామలమ్మ,షమ, హబీబ్,నాగార్జున, చెన్నా, జబీవుల్లా,ఖిజార్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్దిమడుగు జలాశయ రైతులభూములు పరిశీలన



**సిద్దవటం,మేజర్ న్యూస్:** మండలంలోని ఉద్దిమడుగు జలాశయ భూములను గురువారం పరిశీలించినట్లు తహసీల్దార్ ఆకుల తిరుమల బాబు తెలిపారు. ఈ సందర్బంగా తహసీల్దార్ మాట్లాడుతూ మందపల్లి గ్రామంలోని పాత కట్టడాలను, ఉద్దిమడుగు జలాశయానికి ముంపుకు గురయ్యే పరిహారం పొందని పట్టా భూములను మొదటి విడతగా పరిశీలించామన్నారు. అలాగే పట్టా భూములకు సంబంధించిన రైతులతో మాట్లాడడం జరిగిందన్నారు. పరిహారం పొందని పట్టా భూములు పరిశీలించిన అనంతరం అసైండ్ భూములు పరిశీలించడం జరుగుతుందన్నారు. ఎన్ని ఎకరాలు ముంపుకు గురవుతాయో భూములకు సంబందించిన నివేదికను తయారు చేసి జిల్లా కలెక్టర్ కు సమర్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ హరిక్రిష్ణ, గ్రామ సర్వేయర్, రైతులు పాల్గొన్నారు.

# భగవద్గీత కంఠస్థ పోటీల గోడ పత్రాలు ఆవిష్కరణ

**రాజంపేట,మేజర్ న్యూస్:** గీతా జయంతిని పురస్కరించుకొని ఈనెల 23వ తేదీ ఆదివారం ఉదయం తొమ్మిది గంటల నుండి పట్టణంలోని మన్నూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో నిర్వహించే అన్నమయ్య జిల్లా స్థాయి భగవద్గీత పోటీల గోడ పత్రాలను గురువారం సాయంత్రం ఆవిష్కరించారు.పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు సంగరాజు శారద ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూధర్మ ప్రచారపరిషత్తు జిల్లా ప్రోగ్రాం అసిస్టెంట్ డాక్టర్ టిగోపి బాబు, ధర్మాచార్యులు గంగనపల్లి వెంకటరమణ, ప్రముఖ ఆధ్యాత్మికోపన్యాసకులు కాకర్ల రాముడు తదితరులు ఈ గోడ పత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 6-9 తరగతి లోపు విద్యార్థులు 14వ అధ్యాయం గుణత్రయ విభాగయోగం, 10, 11, 12 తరగతుల విద్యార్థులు 16వ అధ్యాయం దైవాసుర సంపద్విభాగయోగం శ్లోకాలను కంఠస్థం చేసి చెప్పాల్సి ఉంటుంద న్నారు. 18 - 45 సంవత్సరాల వయసు వారు భగవద్గీత -భావ విశ్లేషణ అనే అంశంపై ఉపన్యాస పోటీలలో పాల్గొనవచ్చన్నారు. కావున అన్ని పాఠశాలల, జూనియర్ కళాశాలల యాజమాన్యాలు, ప్రధానాచార్యులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తమ విద్యార్థులను ఈనెల 20 తేది లోపల నమోదయ్యే విధంగా చూడాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ధర్మరాజు నాయక్, మల్లెల హైమావతి, చెన్నూరు ఆదిలక్ష్మి, కే శ్రీనివాసులు, దర్బార్ బాష, కాకర్ల రవి తదితరులు పాల్గొన్నారు. 9110779066 నంబర్‌కు ఫోన్‌చేసి ఈనెల 20లోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.



# ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమం



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాయచోటి ప్రకృతి వ్యవసాయ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ మేనేజ్డ్ న్యాచురల్ ఫార్మింగ్ ఆధ్వర్యంలో ఐదు రోజుల ఇంటెన్సివ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ విజయవంతంగా కొనసాగుతోంది. ఈ శిక్షణలో జిల్లా స్థాయి, మండల స్థాయి సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభ రోజున జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వెంకట మోహన్, ఐసిఆర్‌పిలు నిర్వహించాల్సిన విధులు బాధ్యతల గురించి సమగ్రంగా వివరించారు. ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ప్రకృతి వ్యవసాయ సూత్రాలను రైతుల వరకు చేర్చడంలో ఐసిఆర్‌పిలు కీలక పాత్ర పోషించాలన్నారు. అలాగే ఆయన ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ప్రయోజనాలు రసాయన రహిత పంటల ద్వారా భూమి సారం కాపాడడం, ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడం, రైతుల ఆదాయాన్ని పెంచడం వంటి అంశాలను వివరించారు. మూడవ రోజు కార్యక్రమంలో వీరబల్లి మండలంలో ఫీల్డ్ విజిట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీవ చెన్న కృష్ణమ్మ పొలంలో గ్రేడ్ మోడల్, ఎటిఎం మోడల్, పీఎండ్స్ మరియు ఆర్‌డిఎస్ మోడల్స్‌ను పరిశీలించారు. ఈ సంద ర్భంగా టిఐసిఆర్‌పిలకు ప్రతి మోడల్ లక్ష్యాలు, అమలు విధానాలు, మరియురైతుల భాగస్వామ్యంపై వివరించారు. తదుపరి దశలో ఇన్‌పుట్ ప్రిపరేషన్‌పై ప్రత్యేక శిక్షణ ఇచ్చి, ద్రవ జీవామృతం, ఘన జీవామృతం, సీడ్ పెల్లెటైజేషన్ తయారీ విధానం, వాటి ప్రయోజనాలు, మరియు పంటల పెరుగుదలపై వాటి ప్రభావం గురించి ప్రదర్శన నిర్వహించారు. అనంతరం డీపీఎం వెంకట మోహన్ స్వంత పొలంలో ఆర్డీ ఎస్ గ్రౌండింగ్ కార్యక్రమం నిర్వహించారు. ట్రైనింగ్ ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లకు ప్రాక్టికల్ అవగాహన కల్పించి ప్రకృతి వ్యవసాయం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక నాణ్యత కలిగిన ఉత్పత్తులు సాధ్యం అని పేర్కొన్నారు. ఈ ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం గ్రామస్థాయి వనరుల సిబ్బందికి ఆచరణాత్మక జ్ఞానం, నైపుణ్యాలు మరియు ప్రేరణ అందించడంలో ముఖ్యపాత్ర పోషిస్తోంది. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, మరియు మండల సిబ్బంది పాల్గొన్నారు



# శ్రీ గంగమ్మ తల్లి దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమం



**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలో గంగమ్మ తల్లి దేవాలయం వద్ద 22వ గురువారం కీ.శే కోట లోకనాథం జ్ఞాపకార్థంగా వారి కుమారుల సహకారంతో అన్నదానం ఏర్పాటు చేశారు. అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్ రాయులు ప్రారంభించారు. స్థానిక బలిజవీధిలో కీ.శే కోట లోకనాథం జ్ఞాపకార్థం వారి కుమారులు మణి, శంకర్, పరంధామ సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయలు శ్రీ గంగమ్మ తల్లి దేవాలయం వద్ద కమిటీ సభ్యులు దాతలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని శ్రీ గంగమ్మ తల్లి బత్యాల భవన్ కళ్యాణ మండపం ద్వారా చేపట్టామని ప్రతి గురువారం ఈఅన్నదానకార్యక్రమంశ్రీ గంగమ్మ తల్లి దేవాలయం వద్ద నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ఒకవేళ దాతలు ఎవరైనా ముందుకు వస్తే వారి పేరుతో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. అమ్మవారుఅనుగ్రహిస్తేనిత్యఅన్నదానంచేయాలనే తన ఆకాంక్ష నుబత్యాలచెంగల్‌రాయులుఈసందర్భంగాతెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు, దాతలు భక్తులు భారీగా పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన నాగిరెడ్డిపల్లె విద్యార్థులు

**నందలూరు మేజర్‌న్యూస్:** మండలంలోని నాగిరెడ్డిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న పెద్ద రామయ్య గారి లక్ష్మీదేవి, సయ్యద్ ఉమర్ ఉస్మాన్ అలీలు రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు గంగనపల్లి వెంకటరమణ, వ్యాయామ ఉపాధ్యాయురాలు గౌరీలు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల కడపలో జరిగిన ఉమ్మడి జిల్లాస్థాయి క్రీడా పోటీలలో లక్ష్మీదేవి డిస్కస్ త్రో విభాగంలోనూ,



ఉమర్ ఉస్మాన్ అలీ షాట్ పుట్ విభాగంలోనూ మంచిప్రతిభతోరాణించిరాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని వారు పేర్కొన్నారు. గురువారం సాయంత్రం జిల్లాలో ఎంపికైన క్రీడాకారులందరితో పాటు వీరు శ్రీకాకుళంలో జరిగే పోటీలకు బయలు దేరుతున్నారని వారు చెప్పారు. ఈ సందర్భంగా ఇరువురు విద్యార్థులను, వ్యాయామ ఉపాధ్యాయు రాలు గౌరీని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగనపల్లి వెంకట రమణ అభినందిం చారు. విద్యార్థులకు ప్రోత్సాహకాలుగాకానుకలనుఅందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జ్యోతి ప్రియ, గీత, మస్తాన్, ఆర్‌విరమణమ్మ,రాజేంద్ర,గొంటుముక్కల వెంకట రమణ, సురేష్, సంపత్ పవన్ కుమార్, గాయత్రీ దేవి, శాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# ‘శక్తి’ భద్రతా కవచం

డ్రగ్స్, పోక్సో నేరాలపై అన్నమయ్య జిల్లా ఎస్పీ ఆదేశాలతో శక్తి టీమ్ చైతన్యం

**పుల్లంపేట, మేజర్ న్యూస్ :** పుల్లంపేట మండలం ఏపీ మోడల్ స్కూల్ నందు యువత భవిష్యత్తు, భద్రత లక్ష్యంగా గురువారం జిల్లా వ్యాప్తంగా, అన్నమయ్య పోలీసులు బృహత్తర కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు, శక్తి టీమ్ బృందాలు పాఠశాల, కళాశాల విద్యార్థులకు ప్రస్తుత చట్టాలు, సామాజిక నేరాలపై సమగ్ర అవగాహన కల్పించాయి.

మైనర్ డ్రైవింగ్‌పై తీవ్ర హెచ్చరిక:రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూనే, మైనర్లు వాహనాలు నడపడం తీవ్ర నేరమని శక్తి టీమ్ స్పష్టం చేసింది. మైనర్లకు వాహనం ఇచ్చిన తల్లిదండ్రులు లేదా వాహన యజమానులపై కఠిన కేసులు నమోదు చేయడంతో పాటు, వారి డ్రైవింగ్ లైసెన్స్‌ను రద్దు చేసేలా చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

మాదక ద్రవ్యాల నియంత్రణ : డ్రగ్స్ వల్ల యువత జీవితాలు, ప్రవర్తన చెడిపోయే ప్రమాదాన్ని వివరించారు. ఈవిషయంలోపోలీసులు అప్రమత్తంగా ఉన్నారని, సమాచారం ఇవ్వాలని కోరారు.



శక్తి యాప్‌తో తక్షణ రక్షణ : విద్యార్థినులు, సాధారణ పౌరులు ఆపదలో ఉన్నప్పుడు తక్షణమే పోలీసు సహాయం పొందేందుకు ఉద్దేశించిన 'శక్తి యాప్' ఉపయోగించే విధానాన్ని, దాని ప్రయోజనాలను బృందాలు వివరించాయి.

పోక్సో చట్టం : బాలల భద్రతకు సంబంధించిన పోక్సో చట్టం, మహిళల పట్ల జరిగే నేరాలు, సైబర్ నేరాలపై కూడా అవగాహన కల్పించడం జరిగింది."ఎలాంటి ఆపద వచ్చినా భయపడకుండా, ధైర్యంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి. విద్యార్థులుచట్టాలపై,తమహక్కులపై పూర్తి అవగాహన కలిగి ఉండటం అత్యవసరం అని తెలిపారు." ఆపదలో ఉన్నప్పుడు సంప్రదించాల్సిన అత్యవసర టోల్ ఫ్రీ నంబర్ల వివరాలు: 1. తక్షణ సహాయం (అన్ని అత్యవసర పరిస్థితులు): 112 2. సైబర్ నేరాలకు:1930 3.మహిళాహెల్ప్‌లైన్ బాల్య వివాహాలు:181 4. పిల్లల రక్షణ: 1098 5. డ్రగ్స్ టోల్ ఫ్రీనంబర్: 1972కు కాల్ చేయాలని సూచించారు.

# తల్లిదండ్రుల జ్ఞాపకార్థం బహుమతులు ప్రధానం..

**ములకలచెరువు,మేజర్ న్యూస్ :** ములకలచెరువుకు చెందిన కండక్టర్ తోట శ్రీధర్ అయన తల్లిదండ్రులు తోట దామోదరం,తోట లక్ష్మీ దేవమ్మ వారి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తారు. అదే విధంగా గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 6నుండి10 తరగతి పరీక్షల్లో మొదటి, రెండవ స్థానం సాధించిన విద్యార్థులకు ప్రతి రోజు పాఠశాలకు100% హాజరైన విద్యార్థులకు తల్లితండ్రిలేని విద్యార్థులకు బహుమతులను మరియు పాఠశాలకు విరాళంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి కృష్ణారెడ్డి పాఠశాల ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.





# నిరాడంబరంగా వేంపల్లి అనీషా పుట్టినరోజు వేడుకలు

– అన్నా క్యాంటీనులో కేక్ కటింగ్,నిరుపేదలకు అన్నదానం

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గం,కురబలకోటకు చెందిన అఖిలభారత గోసంరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వేంపల్లి అష్రఫ్,డాక్టర్ దిల్షాద్ దంపతుల కుమార్తె అనీషా పుట్టినరోజు వేడుకలు గురువారం నిరాడంబరంగా జరిగాయి.తమ కుమార్తె అనీషా జన్మదినాన్ని పురస్కరించుకొని మదనపల్లి పట్టణం,నీరుగట్టువారిపల్లిలోని అన్నా క్యాంటీనులో 500 మంది నిరుపేదలకు అష్రఫ్ దంపతులు అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన కుమార్తె అనీషా లండన్ నగరంలో ఉన్నత విద్యను అభ్యసిస్తూ,ఉద్యోగం చేస్తోందన్నారు.తన కుమార్తె జీవితం ఎప్పుడూ బాగుండాలని,ఆమె నిత్యం ఆయురారోగ్యాలు,సుఖ సంతోషాలతో జీవించాలని భగవంతున్ని కోరుకుంటున్నట్లు తెలిపారు.అన్నా క్యాంటీనులో పేదల మధ్యన కేక్ కటింగ్ నిర్వహించి వారు తన కుమార్తెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారని అష్రఫ్ తెలియజేశారు.నా కుమార్తె జన్మదినం రోజున పేదలు,మార్కెట్ యార్డులో పనిచేసే కూలీలు నుండి శుభాకాంక్షలు అందుకోవడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులో మరింత ఉన్నత స్థితికి ఎదగాలని,పేదలకు సేవ చేయాలని ఆకాంక్షించారు.

# ఇంటి నివేశ స్థల పట్టాలు కలిగిన వారికి స్థలాలు చూపాలి

– తహసీల్దార్ కార్యాలయం వద్ద లబ్ధిదారులతో కలిసి సిపిఐ నిరసన – పట్టాదారులందరికీ న్యాయం చేస్తామని తహసీల్దార్ హామీ



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** గత వైసిపి ప్రభుత్వ హయాంలో బి.కొత్తకోట పట్టణానికి చెందిన పేదలకు పంపిణీ చేసిన ఇంటి నివేశస్థల పట్టాలకు స్థలాలు చూపాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బి.కొత్తకోట మండల సమితి ఆధ్వర్యంల గురువారం ఉదయం 10 గంటలకు మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఐ తంబళ్లపల్లె నియోజకవర్గపు కార్యదర్శి ఎస్. మనోహర్ రెడ్డి,మండల కార్యదర్శి జి.రఘునాథ్, మైనార్టీ సంఘం యువ నాయకులు ఫయాజ్ లు మాట్లాడుతూ సిపిఐ ఆధ్వర్యంలో అనేకసార్లు చేసిన పోరాటాల ఫలితంగా గత ప్రభుత్వ హయాంలో బి.కొత్తకోట పట్టణంలోని సుమారు 1000 మందికిపైగా పేద మహిళలకు కొందరికి బి.కొత్త కోట పట్టణ పరిధిలోని బద్దిపల్లి సమీపంలోనూ, మరికొందరికి బీరంగి గ్రామ సర్వేనెంబర్ 59 లోనూ ఇంటి నివేశ స్థలపట్టాలు మంజూరు చేసి ఫిబ్రవరి 20,2024వ తేదిన బి.కొత్తకోట నగర పంచాయతీ ఆవరణంలో పెద్ద బహిరంగ సభను నిర్వహించి,మండల అధికా రులు,ప్రజా ప్రతి నిధులు అందరూ కలిసి అధికారికంగా పట్టాలు లబ్ధిదారులకు పంపిణీ చేశారన్నారు.అయితే ఎన్నికలు రావడం వలన సదరు లబ్ధిదారులకు స్థలాలు చూపలేదని,తరువాత ప్రభుత్వం మారడం వలన సదరు లబ్ధిదారులకు స్థలాలు చూపడంలో ప్రస్తుత ప్రభుత్వం శ్రద్ధ చూపడం లేదన్నారు. ప్రస్తుత రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా ఇంటి స్థలాల కొరకు మరియు సొంత స్థలాలు ఉన్నవారికి ఆర్థిక సాయం కొరకు అర్హులైన వారు సచివాలయాలలో దరఖాస్తులు సమర్పించమని ప్రకటించిందని,అయితే గతంలో పట్టాలు లబ్ధి పొందిన వారి పేర్లు ఆన్ లైనులో నమోదై ఉన్న కారణంగా ప్రస్తుతం దరఖాస్తులను ఆన్ లైన్ స్వీక రించడం లేదని,సదరు లబ్ధిదారులకు స్థలాలైనా చూపండి,లేదా గతంలో ఇచ్చిన పట్టాలైనా రద్దు చేసి వాటి స్థానంలో కొత్తగా పట్టాలు మంజూరు చేయాలని మండల అధికారులకు అనేకసార్లు లబ్ధిదారులు మొరపెట్టుకున్నా ప్రయోజనం లేదని వాపోయారు.వెంటనే అర్హులైన వారందరికీ ఇంటి నివేశస్థల పట్టాలు మంజూరు చేసి,ఆర్థిక సాయం అందజేయాలని డిమాండ్ చేశారు.అనంతరం మండల తహసిల్దార్ బాబాజాన్ బైఠాయించిన మహిళల వద్దకు వచ్చి,పట్టాల జాబితాలతో కూడిన వినతి పత్రాలను తీసుకొని,జిల్లా కలెక్టరుకి ఈ విషయాన్ని తెలియజేసి వారి సూచనల మేరకు లబ్ధిదారులందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఎం.అష్రఫ్అల్లీ,నాయకులు జి.నారాయణ స్వామి, యస్.ఖాదర్ బాషా,వి.సుధాకర్,బావాజాన్ మరియు పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ వైద్య సేవలు అర్హులందరికీ అందాలి

– జిల్లా వైద్య సేవల సమన్వయ అధికారి డాక్టర్ ఆంజనేయులు



**కలికిరి మేజర్ న్యూస్:** ఎన్టీఆర్ వైద్య సేవలు అర్హులందరికీ అందించాలని డిసి హెచ్ ఎస్ డాక్టర్ ఆంజనేయులు సిహెచ్ సి వైద్యాధికారులకు సూచిం చారు.గురువారంఆయనకలికిరి సిహెచ్ శ్రీను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఒపీ, ఐపీ, డెలివరీలు, ఈ హెచ్ ఆర్, ఎన్టీఆర్ వైద్యసేవ, అభ, ఎఫ్ ఆర్ ఎస్ ల్యాబ్, ఫార్మసీ, లేబర్ రూమ్, ఆపరేషన్ థియేటర్ మరియు డైట్ రికార్డులను తనిఖీ చేశారు. ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్, ఎన్టీఆర్ వైద్యసేవను మెరుగుపరచమని ఆదేశించారు. సానిటేషన్ సిబ్బంది కి జీతాలు రాలేదని అడుగగా వెంటనే సానిటేషన్ కాంట్రాక్టర్ తో మాట్లాడి సాయంత్రంలోపల వాళ్ళకి జీతాలు జమ అయ్యేటట్లు కృషి చేస్తానని తెలి పారు.కొత్త భవనం లో మాత శిశు వైద్య సేవలు, ఎక్స్ రే, ల్యాబ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పాత భవనం రెనోవేషన్ లో ఉండటం వల్ల తాత్కాలికంగా ఓపి ఐపీ సేవలు కొత్త భవనంలో కొనసాగిస్తున్నామని, ప్రజలు సహకరించగలరని కోరారు. పాము కాటుకు, కుక్క కాటు కి సంబంధించన మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. హార్ట్ ఎటాక్ కి సంబంధి ంచిన నలభై వేలు విలువ చేసే టెనెక్టప్లేస్ ఇంజెక్షన్ అందు బాటులో ఉందని గుండె నెప్పి వచ్చినప్పుడు ఈసీజీ తీసుకొని అవసరమైతే వైద్యులు ఆ ఇంజెక్షన్ ఇస్తారని,ఈసదుపాయాన్నిప్రజలుసద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ వై పవన్ కుమార్, డాక్టర్ ఉదయకిరణ్ డాక్టర్ ఆశాలత, డాక్టర్ సిమ్రన్,ఇంచార్జ్ హెడ్ సిస్టర్ వనజమ్మ ,ఫార్మసిస్ట్ మొయినుద్దీన్, రేడియోగ్రాఫర్ వెంకటరమణ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# సైబర్ నేరాలను అరికట్టే టెక్నాలజీపై విద్యార్థులు దృష్టి సారించాలి

– మిట్స్ యూనివర్సిటీలో పరస్పర అవగాహన ఒప్పంద కార్యక్రమం



**కురబలకోట,మేజర్న్యూస్ :** మదనపల్లె సమీపం లోని (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సైబర్ సెక్యూరిటీ) విభాగం వారు ఐఐఐసి వారి ఆధ్వర్యంలో ఇన్సిడెంట్ రెస్పాన్స్ ఫర్ సైబర్ సెక్యూరిటీ థ్రెట్స్ అనే అంశంపై గురువారం హాండ్స్ ఆన్ వర్కుషాపును నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చెన్నైకి చెందిన హ్యాకర్స్ ఇన్ఫోటెక్,ఫౌండర్ అండ్ సీఈఓ చంద్ర ప్రకాష్ శంకర్,డీన్ స్కూల్ ఆఫ్ కంప్యూటింగ్ డాక్టర్ చంద్రప్రకాష్ గుప్తా,విభాగాధిపతి డాక్టర్ గంగాదేవి,డాక్టర్ మణికందన్ మరియు ఎం.శ్రీ లక్ష్మిప్రీతిలు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ముందుగా ముఖ్యఅతిథి చంద్ర ప్రకాష్ శంకర్ మాట్లాడుతూ వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ డిజిటల్ యుగంలో ఆన్లైనులో వ్యాపారాలు మరియు వ్యక్తులకు సంబంధించిన వివరాలు ఎన్నో ఉన్నాయని,వీటిని లక్ష్యంగా చేసుకుని రోజురోజుకు సైబర్ దాడులు పెరుగు తున్నాయని ఆయన అన్నారు.పెరుగుతున్న సైబర్ దాడులకు,సున్నితమైన డేటాను రక్షించడానికి మరియు సైబర్ ప్రమాదాలను తగ్గించడానికి అవసరమైన ఆధునిక టెక్నాలజీలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని,ముఖ్యంగా సమస్యను అర్థం చేసుకొని వాటికి పరిష్కారాలను చేసేలా విద్యార్థులు ఎదగాలన్నారు. డేటా ఉల్లంఘనలకు మానవ తప్పిదం ప్రధాన కారణమని,సోషల్ ఇంజనీరింగ్ స్కామ్లు మరింత అధునాతనంగా మారాయని ఆయన అన్నారు.సైబర్ దాడులు,డేటా లీక్లు,ఫిషింగ్,మాల్వేర్ వంటి ముప్పులను గుర్తిం చడం,వాటికి సమయానుకూలంగా స్పందిం చడం వాటిని అరికట్టే పద్ధతులపై విద్యార్థులకు అవగా హన కల్పించారు.సైబర్ నేరాలకు ప్రభావితమైన సిస్టంలను నెట్వర్క్ నుండి వేరుచేయడం లేదా తాత్కాలికంగా మూసివేయడం వంటి చర్యలు తీసు కోవాలన్నారు.కృత్రిమ మేధస్సు సైబర్ సెక్యూరిటీ రంగంలో సమయానుకూల ప్రతిస్పందన,ముప్పుల ముందస్తు గుర్తింపు డిజిటల్ భద్రత బలోపేతం చేయడంలోఅత్యంతప్రాధాన్యతను సంతరించు కుందనితెలిపారు.విద్యార్థులకు ఇంటర్న్షిప్స్ ఉద్యోగ అవకాశాలుకల్పించడానికివీలుగా పరస్పర ఒప్పం దపత్రాలపై సంతకాలు చేశారు.కార్యక్రమం లో అధ్యాపకులు,విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.



# సుబ్రహ్మణ్యం స్వామికి ప్రత్యేక పూజలు



**చిట్వేలి, మేజర్న్యూస్ :** వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యం స్వామికి గురువా రం,అభిషేకంనిర్వహించారు. సోమేశ్వర స్వామి శివాలయంలో ఉన్న 600 సం వత్సరాల నాటి సుబ్రహ్మణ్యం స్వామి, మూల విరాట్ కు ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకులు పవన్ శర్మ, చూడ ముచ్చటగా స్వామి వారిని అలంకరిం చారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఆలయానికి వచ్చే భక్తులకు స్వామి ప్రత్యేక దర్శనం ఆలయ నిర్వహ కులు ఏర్పాటు చేశారు. సాయంత్రం మహామంగళహారతి భక్తులకు తీర్థప్ర సాదాల వినియోగాన్ని నిర్వహించారు

# ప్రభుత్వ ఆసుపత్రిలో మొదలైన వైద్య సేవలు

ఎక్కడ పరికరాలు అక్కడ సమకూర్చుకున్న సిబ్బంది



**చిట్వేలి, మేజర్న్యూస్ :** పాత ప్రభుత్వ ఆసుపత్రి వద్ద వైద్య సేవలు ఆపివేశామని నూతనంగా ప్రారంభించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు వైద్యం అందించే సేవలు ప్రారంభం అవ్వడం జరిగిందని ప్రజలు గమనించి నూతన భవనం వద్ద సేవలు అందిస్తున్న మాట ప్రజలకు తెలియాలన్న ముఖ్య ఉద్దేశంతో ఈ సందేశాన్ని అందజేస్తున్నామని మెరుగైన ప్రాథమిక వైద్యం అందించడం మా లక్ష్యం అని అన్నివేళలా మా సిబ్బంది అందుబాటులో ఉంటారని ప్రజలు గమ నించాలని. చిట్వేలి ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ హన్సారీ, వెల్లడించారు. నువ్వు అను గురువారం, ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ పూర్తిస్థాయిలో వారి వారి గదుల్లో అన్ని ఏర్పాట్లు సిబ్బంది చేసుకోవడం జరిగింద న్నారు. నూతన భవనంలోకి అడుగుపెట్టగానే ము ందుగా ఓపి సెక్షన్ పేరు నమోదు చేయించు కోవడం. తర్వాత డాక్టర్ వద్దకు వైద్య సేవలకు పంపడం జరుగుతుంది. తదుపరి ప్రభుత్వ ఆసు పత్రిలో ఉచిత మందులు అందజేయడం సంబ ంధిత జ్వరాల పట్ల రక్త పరీక్షలు నిర్వహించడం. తగిన వైద్యం అందించడం జరుగుతుందన్నారు. 24 గం





టలు ప్రజలకు అందుబాటులో ఉంటామని ఆయన వెల్లడించారు.ఎక్కడికక్కడ సిబ్బందిని ఏర్పా టు చేయడం జరిగిందని ఆసుపత్రికి వచ్చే ప్రజలు కూడా సిబ్బందికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.అవసరమైనపరికరాలను కూడా ఏర్పాటు చేస్తామన్నారు.అన్నిసమకూర్చుకు నేందుకు ఉన్నత స్థాయి అధికారుల దృష్టి కూడా ఏమీ అవసరము పూర్తి వివరాలను వారికి తెలియచేసి అవసరమైన వాటిని తెప్పించుకునేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఒంగోలులో జరిగే సీఐటీయూ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ :** ఈ నెల 15,16 తేదీలల్లో ఒంగోలులో ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి పి.వి రమణ జిల్లా కమిటీ మెంబర్ ఎం.గంగయ్య,బి.కొత్తకోట నుంచి బి.గోపాల్,ఎం. శ్రీరాములు శ్రీనాథ్,సీఐటీయూ జిల్లా డిప్యూటీ సెక్రటరీ రామకృష్ణులు పిలుపునిచ్చారు.గురువారం మదనపల్లె పట్టణం,స్థానిక మున్సిపల్ ఆఫీస్ ఎదుట జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ మున్సిపల్ వర్కర్స్ సమస్యల మీద ప్రతి సంవత్సరం రాజీలేని పోరాటాలు ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ చేస్తోందని తెలిపారు.3 వేల నుండి 21 వేతనం యూనియన్ అండతో పోరాటాలు చేసి సాధించుకున్నామన్నారు. అలాగే మట్టి ఖర్చులు వస్తున్నాయని స్కిల్డ్ సెమీ స్కిల్డ్ వర్కర్లకి ఇంజినీరింగ్ విభాగం వారికి 3500 వేతనం పెరిగిందంటే కారణం యూనియన్ నిరవదిక పోరాటాలు కారణమన్నారు.రెగ్యులర్ చేస్తామన్న పాలకుల హామీల కోసం హక్కుల సాధన కోసం సమాన పనికి సమాన వేతనం పొందాలంటే మరో పోరాటానికి యూనియన్ఆధ్వర్యంలోనాందిపలకాలనితెలిపారు.ప్రభుత్వం కొత్తగా పనిగం టలుపెంచి కార్మికులకు కష్టాలు పెంచుతున్నదని,ఈ నేపథ్యంలో మహాసభలో మున్సిపల్ వర్కర్స్ ఎదుర్కొనే స్థానిక జిల్లా సమస్యలను చర్చించి రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుట్టడానికి,పాలకుల మీద ఒత్తిడి తేవడానికి దీర్ఘకాలిక ప్రణాళిక తయారు చేస్తామని తెలిపారు.మున్సిపల్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శిపీవీరమణమాట్లాడుతూ జిల్లాలోని రాయచోటి రాజంపేట మదనపల్లి బి.కొత్తకోట మున్సిపల్ వర్కర్స్ సకాలంలో హాజరు కావాలని కోరారు.

# బాలుడి వైద్యానికి కట్టా దొరస్వామి నాయుడు చేయూత

– రూ.లక్ష ఆర్థిక సాయం అందించిన తెలుగుదేశం నేత



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ బెంగళూ రులోని రెయిన్ బో ఆసుపత్రిలో అయాన్ (9) చికిత్స కొరకు టిడిపి సీనియర్ నాయకుడు కట్టా దొరస్వామి నాయుడు చేయూతనిచ్చారు. బాలుడి చికిత్స నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు రూ.లక్ష ఆర్థిక సాయాన్ని అందజేశారు. బాలుడికి వైద్యఖర్చులు భరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని,సీఎంఆర్ ఎఫ్ ద్వారా సహాయం అందిస్తామని ఆయన తెలిపారు. నాయకులుసైతంచేతనైనంతసాయంచేసి బాలుడిని ఆదుకోవాలని అధిష్టానం అధిష్టానం జరిగిందని,బాలుడు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## పదవ తరగతి పరీక్షా కేంద్రాల తనిఖీ బృందం



**పీలేరు మేజర్‌న్యూస్ :** 2026 మార్చిలో జరగనున్న పదవ తరగతి పరీక్షాకేంద్రాలలో పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు రాయడానికి, సరిపడే ఫర్నిచర్, త్రాగునీరు, బాత్రూములు, తరగతిలో ఫ్యాన్లు మొదలగు వాటిని గురువారం పర్యవేక్షించడానికి జిల్లా కేంద్రం రాయచోటి నుండి ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ మరియు పర్యవేక్షకులు కే శ్రీనివాసరాజు, మదనపల్లి ఉప విద్యాశాఖ అధికారి వై లోకేశ్వర్ రెడ్డి, సూపరిండెంట్ రవికుమార్ మరియు పరీక్షల విభాగ సిబ్బంది నాగరాజు పర్యవేక్షించారు. వీరు మండలంలో పరీక్షా కేంద్రాల పాఠశాలను పరిశీలించారు. విద్యార్థులతో కూడా మీరు మాట్లాడారు. వీరి వెంబడి సి ఆర్, పీ. జలకనూరు మురళీధర్ రాజు, ఉన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి ప్రేమ రాణి, రేణుకాదేవి,జైపాల్ రెడ్డి బాబు, శివ శంకరయ్య పాల్గొన్నారు.

# పికేయుం – ఉడా సెక్రటరీని సన్మానించిన రాయల్ గణి

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** (పలమనేరు,కుప్పం, మదనపల్లి, తంబళ్ల పల్లి) అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పికేయం – ఉడా సెక్రటరీగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన పి.ఆర్.మనోహర్ ని ఉమ్మడి చిత్తూరు జిల్లాల జనసేన నాయకుడు రాయల్ గణి గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా రాయల్ గణి మాట్లాడుతూ పి.ఆర్.మనోహర్ ఎంతో సమర్థవంతమైన అధికారి అన్నారు. గతంలో బి.కొత్తకోట మున్సిపల్ కమిషనరుగా,మదనపల్లి మున్సిపల్ మేనేజరుగా సమర్ధవంతంగా విధులు నిర్వహించారని కొని యాడారు. దీంతో ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం పదోన్నతి కల్పించి పికేయం – ఉడా సెక్రటరీగా బాధ్యతలు అప్పగించిందన్నారు. ఆయన పికెఎం – ఉడాను మనోహర్ అభివృద్ధికి బాటలు వేస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో జనసేన నాయకులు చక్రి,వెంకటేశ్వర తదితరులు పాల్గొన్నారు.



# లిఫ్ట్‌ను బాగు చేయించండి, రోగుల కష్టాలను తీర్చండి

ఆర్‌సిపి రాష్ట్ర కమిటీ సభ్యులు మడగలం ప్రసాద్



**నందలూరు మేజర్‌న్యూస్:** ఆసుపత్రికి వైద్యం కోసం రావడం ఎంతో అవసరమే! అయితే లిఫ్ట్ పని చెయ్యని కారణం చేత నడవలేని స్థితిలో ఉన్న డయాలసిస్ రోగుల సమస్యలు అన్ని ఇన్ని కావని, వెంటనే చెడిపోయిన లిఫ్ట్ ను మరమ్మతులు చేసి రోగులకు అందుబాటులో ఉంచే విధంగా చూడా లని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మడగలం ప్రసాద్ కోరారు .గురువారం రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎం ఓ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ టెక్నాలజీ మనుషుల, జీవితంలో భాగమైందని, అందుచేతనే రోగులను ఒక అంతస్తు నుండి మరొక అంతస్తుకు తీసుకెళ్లడానికి వీలుగా ఆసుపత్రి యాజమాన్యం లిఫ్ట్ ను ఏర్పాటు చేసిందని, అయితే ఏవో కారణాలవల్ల గత రెండు వారాల నుంచి అది పనిచేయకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందన్నారు. ప్రస్తుతం కూడా పై అంతస్తులో అందించే వైద్యం కోసం డయాలసిస్ రోగులు, వికలాంగులు, వృద్ధులు, మహిళలు, కాళ్ల నొప్పులు కలిగిన వారు, ఎంతో సాహసం చేసి పైకి వెళుతున్నారని, దీనిని వెంటనే లిఫ్ట్ మరంమత్తులు చేసి రోగులకు అందు బాటులో ఉంచాలని ఆయన కోరారు. స్పందించిన ఆర్ఎంఓ ఇంత పెద్ద జనరల్ ఆసుపత్రిలో లిఫ్టు పనిచేయకపోవడంఅందరికీ ఇబ్బందిగానే ఉందని, ఈ విషయాన్ని గుత్తే దారునికి తెలియజేశామని, అతను వచ్చి లిఫ్ట్ పరిశీలించగా బ్యాటరీ సమస్య ఉందనిదీనినిహైదరాబాదు నుంచి తీసుకొస్తున్నా రని, ఒకటి, రెండు రోజుల్లో ఈ సమస్యను పరిష్క రించి లిఫ్ట్ ను రోగులకు అందుబాటులో ఉంచుతా మని ఆయన తెలిపారు. కార్యక్రమంలో విజయ్ కుమార్, రమణ, శాంతి కుమార్ పాల్గొన్నారు.

# వైభవంగా కడప అమీన్ పీర్ దర్గా గంధోత్సవం

– చాదర్ సమర్పించి,ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్న నిస్సార్ అహమ్మద్





**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** దేశంలోనే ప్రసిద్ధ ఆధ్యాత్మిక,పర్యాటక కేంద్రమైన కడప అమీన్ పీర్ పెద్ద దర్గాలో వెలసిన హజరత్ సరమస్తసాని చల్లాకష్ ఖ్వాజా సయ్యద్‌షా ఆరీఫుల్లా మొహమ్మద్ మహమ్మదుల్ హుసేనీ చిష్టివుల్ ఖాద్రి ఉరుసు ఉత్సవాలలో పాల్గొనడం ఓ ప్రత్యేక అనుభూతి కలిగిస్తుందని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు. బుధవారం రాత్రి ఘనంగా ప్రారంభమైన అమీన్ పీర్ దర్గా ఉరుసు మహోత్సవంలో నిస్సార్ అహమ్మద్ పాల్గొని చాదర్ సమర్పించి,ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. అనంతరం పీఠాధిపతి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ కడప జిల్లాలోని పెద్ద దర్గాకు విశిష్ట ప్రాముఖ్యత ఉందని,సర్వమతాలకు అతీతంగా ఇక్కడ భక్తులు వచ్చి ఉర్సు మహో త్సవంలో పాల్గొంటారని వివరించారు. అమీన్ పీర్ దర్గా వ్యవస్థాపకుడు హజరత్ పీరుల్లా మాలిక్, ఇక్కడ పెద్ద ఉరుసును మాత్రం సూఫీ సర్ మస్తానీ ఆరీఫుల్లా మొహమ్మద్ మొహమ్మదుల్ హుస్సేనీ చిష్టివుల్ ఖాద్రి పేరిట నిర్వహిస్తారని,కాలక్రమేణా అమీర్ పీర్ దర్గాగా పేరొందిందని,ప్రస్తుతం ఈ దర్గా 11వ పీఠాధిపతి హజరత్ ఖ్వాజా సయ్యద్ ఆరీఫుల్లా మొహమ్మద్ మొహమ్మదుల్ హుస్సేనీ చిష్టివుల్ ఖాద్రి ఆధ్వర్యంలో దినదినాభివృద్ధి చెందు తుందని వెల్లడించారు. కడప పెద్ద దర్గా సందర్శిం చడానికి సెలబ్రిటీలతో పాటు చాలామంది ప్రముఖులు హాజరవుతారన్నారు. ఆధ్యాత్మిక వాతా వరణంలో జరుగే ఉరుసు ఉత్సవంలో పాల్గొ నటానికి పెద్దఎత్తున ఆసక్తి చూపిస్తారన్నారు

# ఊటుకూరులో వైభవంగా జరిగిన కార్తీక దీపోత్సవం



**రాజంపేట,మేజర్‌న్యూస్ :** తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ వారి ఆధ్వర్యంలో మండలంలోని భక్త కన్నప్పచే ఆరాధించబడిన ఊటుకూరు శివాలయంలో బుధ వారం రాత్రి కార్తీక దీపోత్సవం, జ్వాలాతోరణం కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. జిల్లా ప్రోగ్రాం అసిస్టెంట్ డాక్టర్ టి. గోపి బాబు పర్యవేక్షణలో ధర్మాచార్యులు గంగనపల్లి వెంకటరమణ ఆధ్వ ర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. ఇందు లో భాగంగా కార్తీక పౌర్ణమి విశిష్టత, జ్వాలా తోరణం ప్రాధాన్యతను గురించి ధర్మాచార్యులు గంగనపల్లి వెంకటరమణ భక్తులకు సోదా హరణంగా వివరించారు. గత వారం రోజులుగా ప్రధాన అర్చకులు ఫణి భూషణరావు, మయూరం శ్రీకాంత్, గ్రామ పెద్దలు నాగా పృధ్వీపతి రెడ్డి, సుబ్బరామరాజు, మూరి లక్ష్మీకర రెడ్డి, శల్య వైద్యులు లక్ష్మీనారాయణ, స్థానిక భజన బృందం, అయ్యప్ప భక్తుల సహకారంతో ఊటుకూరు శివా లయంలో ఈ కార్యక్రమాలు జరిగాయి. ఇందులో ప్రముఖ ఆధ్యాత్మికోపన్యాసకులు కాకర్ల రాముడు అజామీళుని వృత్తాంతం – ధర్మాచరణలు, డాక్టర్ కోడూరుసుమనశ్రీఅంబరీషోపాఖ్యానం,కె. శ్రీనివా సులు సుశీల మంధరుని వృత్తాంతం – పురాణ ప్రవచన విశిష్టత, చింతల బోయిన స్రవంతి కార్తీక సోమవార వ్రత ప్రాశస్త్యం లపై ధార్మికోపన్యాసాలు చేశారు. దీంతో వారం రోజుల పాటు జరిగిన కార్తీక మాస మహోత్సవాలు ముగిశాయని గోపి బాబు, గంగనపల్లి వెంకటరమణలు ప్రకటించారు.



# మండల ప్రవాస అను కార్యక్రమాన్ని నిర్వహించిన బిజెపి నాయకులు



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** బిజెపి రాష్ట్ర పార్టీ జిల్లా పార్టీ ఆదేశాల మేరకు రైల్వే కోడూరు నియోజకవర్గం, ఓబులవారిపల్లి మం డలంలో మండలప్రవాస అను కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించుకొని మధ్యాహ్నం ముఖ్య అతిధి తోట శ్రీనివాసులు తో కలసి వర్షాలు వలన దెబ్బ తిన్న తొమలపాకు తోటలు పరిశీలించడం మరియు సీనియర్ నాయకులను ఇంటి కి వెళ్లి వారితో పార్టీ కార్యక్రమలగురించిచర్చించడం, ఆత్మనిర్భరభారత్ ఇంటింటా స్వదేశీ– ప్రతి ఇంట స్వదేశీ పేరుతో వ్యాపారస్థుల షాపులు దగరికి వెళ్లి స్వదేశీ వస్తువు లు అమ్మడం వల మనకు ఎలాంటి లాభాలు వస్తాయివారికివివరించడంకార్యక్రమం నిర్వహిం చడంజరిగింది. ఈ కార్యక్రమం మండల అధ్యక్షులు ముక్క రూపేష్ రెడ్డి పర్యవేక్షణలో మాజీ నియోజక వర్గం ఇంచార్జి,, మండల పదాధికారులు మరియు సీనియర్‌నాయకులుతోపాటుకార్యకర్తలుపెద్ద సంఖ్య లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు



# ఆయుర్వేద వైద్యంతో అద్భుతమైన ఫలితాలు




### మాజీ ఎమ్మెల్యే నవాజ్ బాషా వెల్లడి – శ్రీ ఎం పుట్టినరోజు వేళ ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్** : సత్సంగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముంతాజ్ అలీ (యం) పుట్టినరోజును పురస్కరించుకొని గురువారం మదనపల్లె మాజీ శాసనసభ్యులు నవాజ్ బాషా ఆధ్వర్యంలో చౌడేపల్లె మండలం,పెద్దకొండామర్రి వద్ద గల ఆరోగ్యం ఆయుర్వేద వైద్య కేంద్రం వారి సౌజన్యంతో మదన పల్లిలో మొట్టమొదటిసారిగా కేరళ ఆయుర్వేద వైద్యరంగంలో 25 సంవత్సరాల అపారమైన అనుభవం కలిగిన వైద్య నిపుణులచే, ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని మదనపల్లి పట్టణం,గాంధీరోడ్డులోని సిఎస్ఐ జెసిఎం ఫంక్షన్ హాల్ నందు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిం చారు.ఇందులో భాగంగా ఆరోగ్యం వైద్య కేంద్రం ఇంచార్జి సుజాత,వైద్యులు మౌనిక,దివ్య, విష్ణు చరణ్, చైతన్య, సుభ, సుధాకర్, నిఖిల, కీర్తన, గుణ సుందరిలచే ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను అందజేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నవాజ్ బాషా మాట్లాడుతూ మదనపల్లె పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించడం ఆనందం ఉందన్నారు.మన ఋషులచే కనుగొనబడిన మన పూర్వీకులు పాటించిన సనాతన ఆయుర్వేద వైద్యంతో సత్ఫలితాలు లభిస్తున్న అన్నారు.ఈ వైద్యంతో ఇతర అనారోగ్య సమస్యలు ఉండవన్నారు.ఈ వైద్య శిబిరాన్ని జయప్రదం చేసిన ఆయుర్వేద వైద్యులకు,సిబ్బందికి ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.భవిష్యత్తులో మరిన్ని ఆయుర్వేద వైద్య శిబిరాలు నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్వాస్థ్య ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ వెంకటరమణ,సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ఎన్.మునిగోపాల కృష్ణ,రఫీక్ అహ్మద్, నీరుగట్టి రమణ,పవన్,వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలను దగాచేస్తున్న కూటమి ప్రభుత్వం

### – మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఆగ్రహం



**వాల్మీకిపురం,మేజర్‌న్యూస్** : రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అన్నివర్గాల ప్రజలను దగా చేస్తోందని పీలేరు మాజీ ఎమ్మెల్యే,వైసీపీ పీఏసీ సభ్యుడు చింతల రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం వాల్మీకిపురంలో జరిగిన వైసీపీ మండల స్థాయి విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి పాలకులు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి కేవలం డైవర్షన్ పాలిటిక్స్,వైసీపీ శ్రేణులపై వేధింపులు,తప్పుడు కేసులు అక్రమ అరెస్టులతో పాలన సాగిస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు.మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి కుటుంబాన్ని వేధింపులకు గురి చేయడంలో చూపుతున్న శ్రద్ధను కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం చూపడం లేదన్నారు.లిక్కర్ కుంభకోణంలో ఏ ఒక్క ఆధారం చూపలేకపోయినప్పటికీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని అక్రమంగా నిర్బంధించి వేధించారని,కూటమి ప్రభుత్వ పెద్దల అండదండలతో మొలకలచెరువులో తంబళ్లపల్లెలో టీడీపీ అభ్యర్థి జయచంద్రారెడ్డి కల్తీ మద్యాన్ని తయా రు చేస్తూ తెలుగు రాష్ట్రాలతోపాటు,పొరుగు రాష్ట్రాల్లోనూ సరఫరా చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు .రైతులు, మహిళలు, ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనారిటీలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజల దృష్టిని మరల్చేందుకు డైవర్షన్ పాలిటిక్స్ తో కూటమి ప్రభుత్వం కాలం వెళ్లదీస్తోం దన్నారు. ఈ నేపథ్యంలోనే వైసీపీ పాలనలో అప్పటి సీఎం వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి తెచ్చిన 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణతో పేదలు, గ్రామీణ ప్రజల పిల్లలకు వైద్య విద్యను కూటమి ప్రభుత్వం దూరం చేస్తూ దగా చేస్తోందన్నారు. మెడికల్ కళాశాలలప్రైవేటీకరణచర్యలపట్ల ప్రజా సంఘాలు, ప్రజలు కూడా తీవ్ర వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్నారని,వైసీపీ రాష్ట్రవ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టి ఉద్యమాన్ని సాగిస్తోం దన్నారు.ఈ సమావేశంలో జడ్పిటిసి మాజీ సభ్యుడు చింతల శివానందరెడ్డి, మండల వైసీపీ అధ్యక్షుడు పులి శివారెడ్డి,బీసీ విభాగం అధ్యక్షుడు నీళ్ల భాస్కర్,పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు బిడ్డల కేశవరెడ్డి,రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్,జిల్లా టెలికం సభ్యుడు నిర్ధాల శ్రీధర్ రాయల్,రాష్ట్ర కురబ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ నరసింహులు, వైస్ ఎంపీపీ కిరణ్ కుమార్,మైనారిటీ విభాగం జిల్లా కార్యదర్శి కువైట్ ఇబ్రహీం,మండలకో– ఆప్షన్ సభ్యుడు మహబూబ్ బాషా,న్యాయవిభాగం అధ్యక్షుడు అశోక్ కుమార్ రెడ్డి, నాయకులు సురేష్ కుమార్ రెడ్డి,రవీంద్రారెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి,రమేష్,రాజబాబు,రఘు,చికెన్ మస్తాన్,సైఫుల్ల,టైలర్ బాష,జాకీర్, సమీ, చలపతి, శ్రీనివాసులు ,శేఖర్ నాయుడు, అల్లీ, అమిన్ పీర్,రాయుడు, ఎల్లారెడ్డి, నరసింహారెడ్డి, సుధాకర్, విశ్వనాథ్, రాజేష్, శివ, చంద్ర,మదనమోహన్ రెడ్డి,నగేష్,షామీర్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి జైలు శిక్ష

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** గత నెలలో రాయచోటి పట్టణ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 9 మందినిగురువారంనాడు రాయచోటి పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కోర్టులో హాజరుపరచగా జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్‌మేజిస్ట్రేట్‌తేజస్విని నలుగురికి ఒక్కొక్కరికి 11000 వేలు చొప్పున జరిమానా, మరియు 5 మందికి ఒక్కొక్కరికి 3 రోజుల సాధారణ జైలు శిక్ష చొప్పున శిక్ష విధించడం అయిందని ఆయన తెలిపారు. వీరు ప్రస్తుతం రాయచోటి సబ్ జైలు నందు శిక్ష అనుభవిస్తున్నారన్నారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ సూచనల మేరకు రాయచోటి పట్టణం



లో రాయచోటి అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బీవీ చలపతి ఆధ్వర్యంలో ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతున్నది. ఇందులో భాగంగా ఈ నెలలో పట్టుబడిన 09 మందిని ఈ దినం కోట్లు హాజరుపరచగా పై విధంగా శిక్ష విధించబడింది. సమాజ శ్రేయస్సు దృష్ట్యా రోడ్డు భద్రత అవగాహనలో భాగంగా పోలీస్ వారు ఎన్నిసార్లు సూచనలు చేసిన పెడచెవిన పెట్టి, రోడ్డు భద్రతా నియమాలను ఉల్లంఘిస్తూ నాకేం కాదులే అనే ఉద్దేశంతో వాహనాలు నడిపే వారికి ఇదొకగుణపాఠం.భవిష్యత్తులో కూడా మీ శ్రేయస్సు మీకుటుంబశ్రేయస్సు సమాజ శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని మరింత పటిష్టంగా ఇటువంటి డ్రైవ్ నిర్వహించడం జరుగుతుంది. మరియు మద్యం త్రాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారికి భవిష్యత్తులో మరింత జైలు శిక్ష పడే విధంగా చర్యలు తీసుకుంటాం.

# ముస్లిం ఐక్యవేదిక గౌరవ సలహాదారుడిగా డాక్టర్ ఎస్.కె.బాషా

### – జాతి ఐక్యతకు,అభ్యున్నతికి కృషి చేస్తానని వెల్లడి

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ముస్లిం ఐక్యవేదిక అన్నమయ్య,కడప జిల్లాల గౌరవ సలహాదారులుగా మదనపల్లె పట్టణానికి చెందిన డాక్టర్ ఎస్.కె. బాషాను నియమించడం జరిగిందని రాష్ట్ర అధ్యక్షులు జాఫర్ వలి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన గురువారం ఆయన మాట్లాడుతూ ముస్లింల ఐక్యతకు,అభ్యున్నతికి కృషి చేయాలని, ముస్లిం ఐక్య వేదిక పురోభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.అనంతరం డాక్టర్ ఎస్.కె.బాషా మాట్లాడుతూ తనపై నమ్మకంతో ముస్లిం ఐక్య వేదిక అన్నమయ్య,కడప జిల్లాల గౌరవ సలహా దారులుగా అవకాశం ఇవ్వడంపై రాష్ట్ర అధ్యక్షులు జాఫర్ వలి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రహమాన్,రాష్ట్ర అధికార ప్రతినిధి ఖలీల్ సయ్యద్, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మాసుమ్ వలి,కడప జిల్లా అధ్యక్షులు ఖాజా,కార్మిక విభాగం అధ్యక్షులు ఇమామ్ బాషాలకు కృతజ్ఞతలు తెలిపారు.తనకు అప్పగించిన బాధ్యతలకు పూర్తిస్థాయిలో న్యాయం చేయడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.జాతని ఐక్యం చేయడానికి అలాగే విద్య,వైద్యం, రాజకీయ,సామాజిక రంగాల్లో ముస్లిం సోదరులను చైతన్యపరిచి ముందుకు నడిపిం చడానికి ప్రయత్నం చేస్తానని తెలిపారు.ముస్లింల మధ్య పరస్పరం ఉన్న ఎడబాటును దూరం చేసి,అందరిని దగ్గర



చేయడమేతమ ఆశయమన్నారు.ఈ కార్యక్రమంలో మదనపల్లి నియోజకవర్గం అధ్యక్షులు ముబారక్, పట్టణ అధ్యక్షులు బావాజీ,నియోజకవర్గ సలహా దారులు ఖాదర్ బాషా పాల్గొన్నారు.

# నేడే సాయినాధుడు వార్షికోత్సవ వేడుకలు

**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ :** రాజంపేట పట్టణంలో సాయి నగర్ లో వెలిసిన శ్రీ షిరిడి సాయి నాధుని 26వ వార్షిక వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామివారిని ప్రతిష్టించి 26 సంవత్సరాలు అయిందని ప్రతి సంవత్సరం వైభవంగా వార్షిక ఉత్సవాలన్న నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయం అంతా పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. శుక్రవారంతెల్లవారుజాము నుండి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లువారుతెలిపారు.అలాగేమధ్యాహ్నం గొప్ప అన్నదాన కార్యక్రమం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. సాయంత్రం సాయి నగర్ పురవీధుల్లో స్వామి వారికి గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కావున ప్రతి ఒక్కరూస్వామివారికృపకు పాత్రులు కావాలని ఆలయ నిర్వాహకులు కోరారు.

# ఎస్‌జిఎఫ్ అండర్ 14 కబడ్డీ జిల్లా జట్టుకు ఊటుకూరు విద్యార్థిని ఎంపిక



**రాజంపేట,మేజర్‌న్యూస్ :** కడప జిల్లా ఎస్‌జిఎఫ్ కబడ్డీ అండర్ 14 గర్ల్స్ సెలెక్షన్స్‌లో భాగంగా జిల్లా పరిషత్ హై స్కూల్ ఊటుకూరు విద్యార్థిని ఏ. మహిత సెలెక్ట్ కావడం జరిగినది. జడ్‌పిహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యా యురాలు శ్రీమతి సుహాసిని మరియు ఫిజికల్ డైరెక్టర్ బాల శేఖర్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు. ఈ నెల 22 23 24 మచిలీపట్నంలో జరగబోయేటువంటి కబడ్డీ స్టేట్ మీట్లో పాల్గొనుచున్నది..

# పేకాట రాయుళ్లకు జైలు శిక్ష..



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్** : తంబళ్లపల్లె పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట ఆడుతూ 2023లో పోలీసులకు పట్టుబడ్డ 11 మంది పేకాట రాయుళ్లకు, తంబళ్లపల్లె జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి ఉమర్ ఫరూక్ గురువారం ఏడు రోజులు జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. ఇందుకు సంబంధించి తంబళ్లపల్లె ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి తెలిపిన వివరాలు.. తంబళ్లపల్లె మండల పరిధిలో పలువురు పేకాట ఆడుతూ 2023వ సంవత్సరములు పట్టుబడగా, వారిపై ఏపీ గేమింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసిఅప్పటిఎస్సైసహదేవిఅరెస్టుచేసినట్లుతెలిపారు. ఈ కేసులో పూర్వాపరాలనువిచారించిన న్యాయమూర్తిగురువారంనిందితులపై నేరం రుజువు కావడంతో 11మంది ముద్దాయిలు (పేకాట రాయుళ్ల) కు 7 రోజుల జైలు శిక్షతో పాటు రూ. 300 జరిమాన విధించినట్లు తీర్పు చెప్పారు. జరిమానా కట్టని పక్షంలో మరో 30 రోజులు సాధారణ జైలు చేయాలని జడ్జి తీర్పులో పేర్కొన్నారు.

# టిడిపి కార్యకర్తను పరామర్శించిన గుట్ట బాబు

**సంబేపల్లి మేజర్ న్యూస్ :** టిడిపి కార్యకర్త రంగాని రవీంద్ర నాయుడు ను పరామర్శించిన టిడిపి బీసీ సాధికార సమితి పాల ఏకరి రాష్ట్ర కన్వీనర్ కోడూరు అబ్జర్వర్ గురిగింజ కుంట శివప్రసాద్ నాయుడు (గుట్ట బాబు )గురువారం సంబేపల్లి మండలం దుద్యాల గ్రామం నాయుని వారి పల్లెకు చెందిన టిడిపి కార్యకర్త రంగాని రవీంద్ర నాయుడు ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడి కాలు విరిగి చికిత్స పొంది ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటూ ఉన్న విషయం తెలుసుకొని ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించారు. తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు .వారి కుటుంబ సభ్యులకు ధైర్యం నింపారు. తెలుగుదేశంపార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రంగానిఅన్నయ్యనాయుడు,గురిగింజకుంట చిన్నమల్లయ్య నాయుడు, కలకట సిద్ధా రెడ్డి, లక్కినేని సుబ్బరాయుడు నాయుడు,తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి అంటే మాటల్లో కాదు...చేతల్లో చూపించిన శ్రీకాంత్ రెడ్డి

▪ రాయచోటి అభివృద్ధి చరిత్రలో స్వర్ణాక్షరాలు రాసిన గడికోట శ్రీకాంత్ రెడ్డి ▪ మీడియా సమావేశంలో సిబ్యాల విజయ భాస్కర్



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాయచోటి పట్టణం చూస్తున్న రూపు, రోడ్లు, కార్యాలయాలు, ప్రజా సదుపాయాల వెనుక ఉన్న పేరు గడికోట శ్రీకాంత్ రెడ్డి అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి విజయ భాస్కర్ స్పష్టం చేశారు. గురువారం నాడు మీడియా సమావేశంలో మాట్లాడుతూ అభివృద్ధి గురించి మాట్లాడే వాళ్లు చాలామంది ఉంటారు కానీ అభివృద్ధిని చేతల్లో చూపించిన నాయకుడు శ్రీకాంత్ రెడ్డి అన్నారు.

**శ్రీకాంత్ రెడ్డి హయాం లోనే రాయచోటి అభివృద్ధి :** రూ.2.50 కోట్లతో ఆర్టిసి బస్టాండ్ విస్తరణ, రూ.23 కోట్లతో వంద పడకల ఆసుపత్రి అభివృద్ధి పనులు, రూ.1.33 కోట్ల నిధులతో ట్రాఫిక్ పోలీసు స్టేషన్ భవన నిర్మాణాలు, రూ 2.30 కోట్ల నిధులుతో టిటిడి కల్యాణ మండపం, రూ.1కోటి నిధులతో వైఎస్ఆర్ రైతు బజార్, రూ 1.08 కోట్ల నిధులుతో రాయచోటి ఎంపిడిఓ కార్యాలయ భవనాలు, స్టేట్ గెస్ట్ హౌస్, రూ 98 లక్షలతో డి.ఎస్పీ కార్యాలయం, రూ.2.40 కోట్లతో మున్సిపల్ సభాభావనం, 4 పట్టణ ఆరోగ్య కేంద్రాల భవన నిర్మాణాలు, పట్టణంలో రహదారుల విస్తరణ, డైట్ హాస్టల్ ప్రాంగణంలో రూ 73 లక్షల నిదులుతో మున్సిపల్ పార్క్ నిర్మాణపు పనులు తదితర అభివృద్ధి పనులు, అదనపు త్రాగునీటి పథకాలు ఏర్పాటు, మున్సిపాలిటీని గ్రేడ్ 1 నుంచి స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేయించడం ఒక్క శ్రీకాంత్ రెడ్డి కి చెల్లిందన్నారు. రూ 16 కోట్లతో పట్టణంలోని ఠాణా నుంచి చెన్నముక్కపల్లె వరకు రహదారి విస్తరణ సుందరీకరణ ,రూ 4.15 కోట్లతో ఎస్ ఎన్ కాలనీ నుంచి గుణ్ణికుంట్ల రింగ్ రోడ్డు వరకు రహదారి సుందరీకరణ పనులను,కోట్లాది రూపాయల వ్యయంతో పట్టణంలో రహదారుల నిర్మాణాలకు శ్రీకాంత్ రెడ్డి చేసిన కృషి ఆమోఘమన్నారు. కలెక్టరేట్ కు ఎదురుగా 102 అడుగుల జాతీయ జెండా, పట్టణంలోని నాలుగు వరుసల జాతీయ రహదారిలో మహాత్మా గాంధీ, డా బి ఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే, అబ్దుల్ కలాం జాతీయ నాయకుల విగ్రహాల ఏర్పాటు,నాలుగువరుసలజాతీయ రహదారిపై ఎల్ఈడి స్ట్రీట్ లైట్ల ఏర్పాటుతో పట్టణానికి నూతన శోభను తేవడంలో శ్రీకాంత్ రెడ్డి కృషి ఎనలేనిదని చెప్పవచ్చునన్నారు. క్రికెట్ స్టేడియం, నగరవనం ల పనులుదాదాపు పూర్తయ్యాయన్నారు. శిల్పారామం పనులను శ్రీకాంత్ రెడ్డి మంజూరు చేయించి ప్రారంబింప చేశారన్నారు. పేదలకు సొంతింటి కలను నెరవేర్చేందుకు రాయచోటి నియోజక వర్గ వ్యాప్తంగా 20 వేలకు పైగా పక్కా గృహాలు మంజూరు, 95 జగనన్న కాలనీలను మంజూరు చేయించడం,పట్టణప్రజల కోసం నారాయణరెడ్డిగారిపల్లె జగనన్న కాలనీలో 6 వేలకు పైగా పక్కా గృహాల మంజూరుతో పాటు కోట్లాది రూపాయలతో మౌలిక వసతుల కల్పనలో శ్రీకాంత్ రెడ్డి కృషిని ప్రజలు మరువ లేకున్నారన్నారు.

**రాయచోటిని విద్యా హబ్‌గా తీర్చిదిద్దిన ఘనత శ్రీకాంత్ రెడ్డిదే :** రాయచోటి నియోజకవర్గ పరిధిలో 6 కస్తూర్భా పాఠశాలలు,5 మోడల్ స్కూల్స్‌లలో వేల మందికి ఉచితంగా విద్య అందుతోందంటే అప్పటి ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ముందుచూపే అన్నారు. రాయచోటి పట్టణంలో పాలిటెక్నిక్ కళాశాల,మహిళా డిగ్రీ కళాశాలలను శ్రీకాంత్ రెడ్డి మంజూరు చేయించారు. రాయచోటి పట్టణంలోని గర్ల్స్ హైస్కూల్ లో ఆడపిల్లలకు 3 వ తరగతి నుంచి డిగ్రీ వరకు విద్యాసంస్థలును ఒకే ప్రాంగణంలో ఉండేలా శ్రీకాంత్ రెడ్డి చేసిన కృషి ఎనలేనిది.పిజి కేంద్రం ఆపై యూనివర్సిటీ ఏర్పాటు కొరకు 80 ఎకరాల ప్రభుత్వ భూములను, కేంద్రీయ విద్యాలయనికి 5 ఎకరాల భూములను సేకరింపచేశారు. రాయచోటిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో అదనపు కోర్సులు, మౌలిక వసతులు కల్పించి బలోపేతం చేసిన ఘనత ఆయనకు దక్కుతుందన్నారు. రాయచోటిని విద్యాహబ్‌గా తీర్చిదిద్దడంలో మాజీ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి కృషి ఎనలేనిదన్నారు.

**కూటమి నేతల విమర్శలకు ప్రజల సమాధానం అభివృద్దే సాక్ష్యం :** కూటమి నేతలు రాయచోటిలో అభివృద్ధి జరగలేదని విమర్శించడం ప్రజల ఆలోచనలకు విరుద్ధమని సిబ్యాల విజయ భాస్కర్ పేర్కొన్నారు. రాయచోటి వీధుల్లో తిరిగితేనే అభివృద్ధి ఎలా జరిగిందో తెలుస్తుందని,మాటలతో కాదు, పనులతో మాట్లాడిన నాయకుడు శ్రీకాంత్ రెడ్డి అని గట్టిగా హెచ్చరించారు.

**భవిష్యత్ దిశ – రాయచోటి ప్రజల ఆకాంక్ష :** రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటికి మరింత అభివృద్ధి పనులు తీసుకువచ్చి, జిల్లా కేంద్రంగా నిలబెట్టి,రాయచోటి బిడ్డగా ప్రజల రుణం తీర్చుకోవాలని ఆకాంక్షిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శివయ్య. రాష్ట్ర రెడ్డి యూనియన్ కార్యదర్శి రేపల్లె సంజీవయ్య. వైఎస్ఆర్సిపి నాయకులు శివశంకర్ యాదవ్. పలువురు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాల్లో అతికారి

○ ఆలయ అభివృద్ధి కొరకై 50వేల విరాళం అందజేత

○ నియోజకవర్గ స్థాయిలో ఆయన సేవలు అమోహం

○ నిరుపేదల కుటుంబాల్లో అతి కారి

○ బడుగు బలహీన వర్గాల ప్రజలు హర్షం



**సిద్ధవటం,మేజర్‌న్యూస్ :** నిరుపేదల కుటుంబాలకు ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ ఒక భరోసా కల్పిస్తూ రాజంపేట నియోజకవర్గ స్థాయిలో బడుగు బలహీన నిరుపేదల కుటుంబాల నివాసులకుఒక మనోధైర్యం కల్పిస్తూ రాజంపేట పార్లమెంట్ సమన్వయ కర్త అతి కారి కృష్ణ సేవా కార్యక్రమాలపై ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు మండలంలోని మాధవరం గ్రామం, ఎస్ కే ఆర్ నగర్ ఎస్సీ కాలనీలో గురువారం రాజంపేట జనసేన పార్లమెంట్ అతి కారి కృష్ణ ఆధ్వర్యంలో సీతారాముల ఆలయ అభివృద్ధి కొరకై 50 వేలు విరాళం అందజేశారు ఈ సందర్భంగా ఎస్సీ కాలనీ వాసులు మాట్లాడుతూ ఎంతోమంది ప్రజా ప్రతినిధులు పూటకో మాట రోజుకో మాట చెప్తూ ఉంటారు కానీ రాజంపేట పార్లమెంటు సమన్వయకర్త అతి కారి కృష్ణ సేవలు మేము ఎప్పటికీ మరవలేని విషయమని నిరుపేదల కుటుంబాలకు, అండగా ఉండడమే కాకుండా మాకు ఒక ఆత్మ ధైర్యాన్ని భరోసా కల్పిస్తు మాకు చెప్పిన వాగ్దానం ప్రకారం ఆలయ అభివృద్ధికి సహాయ కార్యక్రమాలే కాకుండా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నాడని ఇటువంటి ప్రజా ప్రతినిధికి కూటమి ప్రభుత్వం సరైన గుర్తింపు ఇవ్వాలని తెలిపారు మన ఊరు స్వచ్ఛంద సేవ సంస్థ చైర్మన్ రవికుమార్ మాట్లాడుతూ నిరుపేదల కుటుంబాలకు, ఆయన చేసిన సేవలు చిరస్థాయిలో నిలిచిపోతాయని ఆలయ గోపురం నిర్మాణ పనులకు ఆర్థిక సహాయం అందించడం పట్ల ప్రజలు హర్ష వ్యక్తం చేశారని తెలిపారు పార్లమెంట్ వాణిజ్య అధికారిక ప్రతినిధి ఎన్నారై చంద్ర మాట్లాడుతూ సేవా కార్యక్రమాల కొరకై పార్లమెంట్ సమన్వయకర్త కృష్ణ ఆధ్వర్యంలో మేము ఎల్లవేళలా నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటున్నామని నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లో ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు ఈ కార్యక్రమంలో కూటమి యువ నేత శ్రీకాంత్, టిడిపి పార్లమెంట్ వాణిజ్య అధికారిక ప్రతినిధి ఎన్నారై చంద్ర, మన ఊరు స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్, రవికుమార్, సింగల్ విండో మాజీ డైరెక్టర్ మురళి, ఎస్సీ కుటుంబాల నివాసులు పాల్గొన్నారు.

# సహకార గృహనిర్మాణ సంఘం అభివృద్ధికి బాటలు వేయండి

○ నూతన కార్యవర్గానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా సూచనలు ○ అధ్యక్షుడు ఎస్.రెడ్డి షంషీర్,సభ్యులకు ఘనసన్మానం



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సహకార గృహనిర్మాణ సంఘం అభివృద్ధికి బాటలు వేయాలని నూతన కార్యవర్గానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా సూచించారు.ఇటీవల నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేసిన సంగతి విధితమే.ఈ నేపథ్యంలో గురువారం టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్ ఛాంబర్ నందు అధ్యక్షుడు ఎస్.రెడ్డి షంషీర్,ఉపాధ్యక్షుడు ఎన్.రెడ్డెప్ప, కార్యదర్శి బి.మహేష్ కుమార్ మరియు సభ్యులు చల్లా చలపతి,శివానందర్ నాయక్, నరేష్,శివాజీ రాయల్ తదితరులను ఎమ్మెల్యే, నాదెళ్ల విద్యాసాగర్ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సహకార గృహ నిర్మాణ సంఘం ఓ గుర్తింపు కలిగిన సంస్థ అని,పట్టణంలో గృహ నిర్మాణాలకు రుణాలను మంజూరు చేయడంలో ఈ సంస్థ కీలక పాత్ర పోషిస్తుందన్నారు.ఈ సంఘానికి నూతనంగా ఎంపికైన కమిటీ అద్భుతంగా పనిచేస్తుందని కితాబునిచ్చారు. అనంతరం రెడ్డి షంషీర్‌మాట్లాడుతూసహకార గృహనిర్మాణ సంఘంఅధ్యక్షుడిగానియమించిన ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.తనకు అప్ప గించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి సహకార గృహ నిర్మాణ సంఘాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని ధీమా వ్యక్తం చేశారు.తనకు అన్నివిధాల సహకరిస్తున్న టిడిపి నాయకులు, మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.ఈ కార్యక్రమంలోటౌన్‌బ్యాంకువైస్‌ఛైర్మెన్ మహర్షి భాస్కర్, డైరెక్టర్లు రవికాంత్,జోళపాలెం దేవేంద్ర,పసుపు రవి,సోమున్యాయవాదిగణపతి,నాయకులు రాగినేని రఘుపతి నాయుడు,బాలుస్వామి, జయరాం యాదవ్,జీవి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీలలో కోటి సంతకాల సేకరణ: మాజీ ఎమ్మెల్యే కొరముట్ల



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ సిపి అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డిఆదేశాల మేరకు మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమంపేరిటకోటిసంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా గురువారం పెనగలూరు మండలం ఎగువ సిద్దవరం, సింగారెడ్డి పల్లి గ్రామపంచాయతీలలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించిన వైయస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు తో కలిసి కడప జిల్లా పరి శీలకులు కొండూరు అజయ్ రెడ్డి నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కేతా చక్రపాణి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుబ్బరామరాజు, సిద్దవరం శ్రీనివాసులు రెడ్డి, బండి సానా రెడ్డి,గుండ్లూరు ఈశ్వరయ్య,గుండ్లూరు శివ, సర్పంచ్ హేమలత రెడ్డి, రామ్మోహన్ రెడ్డి,ఆంజనేయులు రెడ్డి,సురేష్ రెడ్డి,పుచ్చకాయల శివ శంకర్,కురుగుంటహరి ప్రసాద్ చౌదరి, గుండ్లూరు మల్లి, గ్రామస్తులు కార్యకర్తలు అభిమానులు తదితరులు భారీ స్థాయిలో పాల్గొన్నారు.




# విలేకరులు కావలెను

19 సంవత్సరాలుగా నిజాన్ని నిర్భయంగా రాస్తూ,అందరి మన్ననలు పొందుతున్న నేటి దిన పత్రిక సూర్య పత్రికలో

క్రింది మండలాలకు విలేకరులు కావలెను.

లక్కిరెడ్డి పల్లి, గాలి వీడు,రామాపురం,గుర్రంకొండ, వాల్మీకిపురం, తంబళ్లపల్లె, పిటిఎం, రామసముద్రం,ఓబులవారిపల్లి,పెనగలూరు,

నియోజకవర్గంలో ఈ మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

9515583664